క్లుప్తంగా

విద్యార్థులకు క్రీడా దుస్తుల వితరణ



క్రీడా దుస్తులతో విద్యార్థులు

పద్మనాభం: మండలంలోని ఆర్‌వీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన 20 మంది విద్యార్థులకు గంటి ప్రవీణ్ శనివారం క్రీడా దుస్తులు అందజేశారు. ఈ సందర్భంగా ప్రవీణ్ మాట్లాడుతూ ఇక నుంచి విద్యార్థులకు అవసరమైన సహాయమందిస్తానన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వి.శంకరరావు, కె.నూరిబాబు, బాపిరాజు, వీర్రాజు, సీహెచ్.రవికుమార్, ఆర్.శంకరరావు, గంటి రాజేశ్వరి పాల్గొన్నారు.

దీపారాధనకు రూ.50 వేల విరాళం



నగదు అందిస్తున్న సర్పంచ్ వెంకటనారాయణ

తగరపువలస: భీమిలి మండలం మజ్జివలస ఎస్సీ కాలనీలోని సీతారామాలయానికి శింగనబంద సర్పంచ్ గాడు వెంకటనారాయణ శనివారం రూ.50 వేలు విరాళం అందించారు. దీపారాధన నిమిత్తం ఈ విరాళం అందించినట్టు ఆలయ ప్రతినిధులు తెలిపారు.

వైఎస్సార్ బీమా అందజేత



బీమా నగదు అందజేస్తున్న కార్పొరేటర్ దొలపల్లి కొండబాబు

కొమ్మాది: జీవీఎంసీ 4వ వార్డు నేరెళ్లవలస కాలనీకి చెందిన పూల్ల నరసింహారాజు ఇటీవల కారు ప్రమాదంలో మృతి చెందారు. ఆయనకు వైఎస్సార్ ప్రమాద బీమా వర్తించడంతో మృతుని భార్యకు వార్డు కార్పొరేటర్ దొలపల్లి కొండబాబు తక్షణ సహాయం రూ. 10 వేలు శనివారం అందజేశారు. మిగిలిన రూ.4.9 లక్షలు బ్యాంకు ఖాతాలో జమ అవుతుందని తెలిపారు.

శేరిఖండం పంచాయతీ కార్యాలయంలో తనిఖీ



రిజిస్టర్ పరిశీలిస్తున్న ఎంపీడీవో విజయ్ కుమార్

పద్మనాభం : మండలంలోని శేరిఖండం పంచాయతీ కార్యాలయాన్ని ఎంపీడీవో ఎం.విజయ్ కుమార్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా అటెండెన్సు, తీర్మానం, మూమెంటు రిజిస్టర్లు, క్యాష్ బుక్కులు పరిశీలించారు. రిజిస్టర్లు అప్‌డేట్‌గా ఉంచాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు.

డిజిటల్ అసిస్టెంట్ మృతి



రాఘవ (ఫైల్)

తగరపువలస: భీమిలి మండలం శింగనబంద సచివాలయంలో డిజిటల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న రాఘవ అస్వస్థత కారణంగా చికిత్స పొందుతూ శనివారం మృతి చెందారు. ఆయనకు భార్య, కుమారుడు ఉన్నారు. నగరానికి చెందిన రాఘవ మృతితో పంచాయతీ వాసులు సంతాపం వ్యక్తం చేశారు.



సామాజిక సాధికార బస్సు యాత్రలో కళాకారుల కోలాటం ప్రదర్శన



సామాజిక సాధికార బస్సు యాత్రకు తరలివచ్చిన వైఎస్సార్ సీపీ శ్రేణులు



కార్యక్రమం ప్రారంభిస్తున్న మేయర్ హరివెంకటకుమారి, ఎమ్మెల్సీ వరుదు కల్యాణి

అడుగడుగునా నీరాజనం

- సామాజిక సాధికార బస్సు యాత్రకు భారీగా వైఎస్సార్ సీపీ శ్రేణులు
- మంత్రుల వాహన శ్రేణిని అనుసరిస్తూ బైక్ ర్యాలీ
- దారి పొడవునా నాయకులపై పూల వర్షం



సామాజిక సాధికార యాత్ర అనంతరం చిట్టివలస మైదానంలో నిర్వహించిన బహిరంగసభకు భారీగా హాజరైన జనం



ర్యాలీలో వైఎస్సార్‌సీపీ నాయకులు

తగరపువలస: భీమిలి నియోజకవర్గం చిట్టివలసలో శనివారం జరిగిన సామాజిక సాధికార బస్సు యాత్ర అనంతరం జరిగిన బహిరంగ సభకు ప్రజలు, కార్యకర్తలు, నాయకులు పోటెత్తారు. స్వచ్ఛందంగా బస్సులు, ఆటోలు, ద్విచక్ర వాహనాలతో వచ్చారు. వీరికి ఎలాంటి ఇబ్బంది తలెత్తకుండా పోలీసులు చిట్టివలస జ్యూట్‌మిల్లు వైపు, బంగ్లామెట్ట వద్ద ఖాళీ ప్రదేశాలను కేటాయించారు. ప్రధాన రహదారులపై వాహనాల రాకపోకలను నియంత్రించారు. మధ్యాహ్నం ఒంటి గంట నుంచే నియోజకవర్గంలోని వివిధ ప్రాంతాల నుంచి వేదిక వద్దకు ప్రజలు రావడం ప్రారంభించారు. వీరికి వివిధ మండలాల ప్రజాప్రతినిధులు, జీవీఎంసీ నాయకులు ప్రాతినిధ్యం వహించారు. ప్రధాన రహదారులన్నీ వైఎస్సార్‌సీపీ ఫ్లెక్సీలు, జెండాలతో నింపివేశారు. సామాజిక సాధికార బస్సు యాత్ర ద్వారా వచ్చే మంత్రులు, రాష్ట్ర నాయకుల కోసం నిర్వాహకులు వీధులు, రహదారులను అలంకరణలతో అందంగా తీర్చిదిద్దారు. నాయకులు, కార్యకర్తల జై జగన్ నినాదాలతో ఆ ప్రాంతమంతా మార్మోగింది.

కార్యక్రమాల్లో భీమిలి వ్యవసాయశాఖ సలహా మండలి చైర్మన్ దాట్ల పెదబాబు, భీమిలి ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, గాదె రోసిరెడ్డి, ప్రజాప్రతినిధులు, నాయకులు కోరాడ వెంకటరావు, గాడు వెంకటప్పడు, బోని బంగారునాయుడు, తమ్మిన రామలక్ష్మణ, బాడితబోయిన రాములప్పడు, శిల్లా సరళారాణి, శిల్లా కరుణాకరరెడ్డి, అక్కరమాని రామునాయుడు, చిల్ల భాస్కరరెడ్డి, జీరు వెంకటరెడ్డి, జగుపల్లి ప్రసాద్, బింగి హరికిరణ్‌రెడ్డి, జీరు సుజాత, అల్లిపల్లి నరసింగరావు, కదిరి ఎల్లాజీ, గాడు శ్రీను, బంక సత్యం, మజ్జి వెంకటరావు, ఆర్.ప్రభాకర్‌నాయుడు, చిప్పాడ వెంకటేష్, నమ్మి లక్ష్మణ, చిల్ల సూర్యనారాయణరెడ్డి, పోతిన హనుమంతరావు, చిల్ల బాబయ్యరెడ్డి, చిల్ల గణేష్‌రెడ్డి పాల్గొన్నారు

ఆనందపురం : తగరపువలసలో శనివారం నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర సభకు తరలివచ్చిన మంత్రులు, ప్రజా ప్రతినిధుల బృందానికి అడుగడుగునా అపూర్వ ఆదరణ లభించింది. యువకులు బైక్ ర్యాలీతో హోరెత్తించారు. నాయకుల వాహన శ్రేణిపై ప్రజలు పూల వర్షం కురిపించారు. సామాజిక సాధికార బస్సు యాత్రలో భాగంగా మంత్రులు బొత్స సత్యనారాయణ, సీదిరి అప్పలరాజు, మేరుగ నాగార్జున, కారుమూరి వెంకట నాగేశ్వరరావు, వైఎస్సార్ సీపీ రీజినల్ కో - ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు తదితరులు మండలంలోని పెద్దిపాలెంలో గల చెన్నా కన్వెన్షన్ సెంటర్ నుంచి తగరపువలస బయలుదేరారు. వారి వాహన శ్రేణిని పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువకులు అనుసరించి బైక్ ర్యాలీతో మద్దతు తెలిపారు. పెద్దిపాలెం నుంచి బయలుదేరిన బస్సు యాత్ర తాళ్లవలస, వలందపేట మీదుగా తగరపువలస చేరుకుంది. మార్గ మధ్యలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వల్లే సామాజిక న్యాయం జరుగుతోందని, మరలా ఆయనే ముఖ్యమంత్రి అయితనే తమ కష్టాలు పూర్తిగా తొలగిపోతాయని తెలుపుతూ ప్రజలంతా పూల వర్షం కురిపించి మద్దతు తెలిపారు. తగరపువలస చేరుకున్న తర్వాత కూడలిలోని దివంగత నేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి మంత్రులు, నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సభా స్థలికి తరలివెళ్లారు.



సామాజిక సాధికార యాత్రకు తరలివచ్చిన నాయకులపై అభిమానుల పూల వర్షం



తగరపువలస కూడలిలో తీన్‌మార్ సందడి



బస్సు యాత్ర వెనుక వైఎస్సార్ సీపీ శ్రేణుల ర్యాలీ

చిరు ధాన్యాల సాగుతో రైతులకు మేలు

పద్మనాభం: రైతులు మరింత ఎక్కువ విస్తీర్ణంలో చిరు ధాన్యాలు సాగు చేయాలని విశాఖ జిల్లా వ్యవసాయ శిక్షణ కేంద్రం ఏడీ సీహెచ్.సుబ్రహ్మణ్యం సూచించారు. మండలంలోని మద్ది గ్రామంలో శనివారం చిరు ధాన్యాల సాగు, ఆహార భద్రతపై రైతులకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ పద్మనాభం మండలంలో రైతులు రబీ సీజన్‌లో ఎక్కువగా రాగి పంట వేస్తున్నందున ఇంద్రావతి, వేగావతి, సువర్ణముఖి లాంటి మేలు రకాలను సాగు చేయాలన్నారు. ఈ రకాలను విజయనగరం వ్యవసాయ పరిశోధన స్థానం నుంచి రప్పించి రైతులకు సరఫరా చేస్తామన్నారు. రాగి పంటలకు మద్దతు ధర క్వింటాకు రూ.3800 ఉన్నందున మంచి లాభదాయకమన్నారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించడానికి సన్నాహాలు చేస్తున్నట్టు తెలిపారు. చిరు ధాన్యాల్లో తక్కువ కార్బోహైడ్రేట్లు, ఎక్కువ పీచు పదార్థం, పోషకాలు ఉన్నందున వీటిని తినడం వల్ల ఆరోగ్యంగా ఉంటామన్నారు. చిరుధాన్యాలను తక్కువ పెట్టుబడి, తక్కువ నీరుతో సాగు చేయవచ్చన్నారు. ఏడీ జి.వి.విజయ్ కుమార్, ఏవో సీహెచ్.సురేష్, ఏఈవో శ్రీనివాస్ పాల్గొన్నారు.

బబ్బేలమ్మ సన్నిధిలో అన్నసంతర్పణ

పీఎం పాలెం: శరన్నవరాత్రి మహోత్సవాల ముగింపు సందర్భంగా కారుషెడ్ కూడలిలోని బబ్బేలమ్మ ఆలయ ప్రాంగణంలో శనివారం మధ్యాహ్నం భారీ అన్న సంతర్పణ ఏర్పాటు చేశారు. పిలకవానిపాలెం, పాత పీఎం పాలెం, గాయత్రినగర్ ప్రాంతాలకు చెందిన 5 వేల మంది అన్న ప్రసాదం స్వీకరించారు. కార్యక్రమంలో స్థానిక పెద్దలు పోతిన శ్రీనివాసరావు, సూర్యారావు, బాలాజీ పాల్గొన్నారు.



అన్న ప్రసాదం పంపిణీ చేస్తున్న నిర్వాహకులు

విశేషంగా ఆకట్టుకున్న ఎగ్జిబిషన్



కరెన్సీని పరిశీలిస్తున్న ఆర్‌జేడీ జ్యోతి కుమారి, అనూషా పట్నాయక్, డీఈవో చంద్రకళ తదితరులు

మధురవాడ: చంద్రంపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్ విశేషంగా ఆకట్టుకుంది. పాఠశాల పీడీ పెంటకోట రాము ఆధ్వర్యంలో విద్యార్థులు రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో గెలుచుకున్న వివిధ పతకాలు, కప్‌లు, షీల్డ్‌లు ప్రదర్శించారు. ఉపాధ్యాయుడు మధుసూదనరావు ఆధ్వర్యంలో 200 దేశాలకు చెందిన రు.5లక్షలు విలువ చేసే కరెన్సీ, కాయిన్స్ ప్రదర్శించారు. అలాగే మరో ఉపాధ్యాయిని సూర్యకుమారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్ట్ గ్యాలరీలు కట్టిపడేశాయి. వీటిని ఏపీ శిష్టకరణాలు కార్పొరేషన్ చైర్‌పర్సన్ కంటిమహంతి అనూష పట్నాయక్, ఏపీ కూరాకుల, వందర కార్పొరేషన్ చైర్‌పర్సన్ హైమావతి, విద్యాశాఖ ఆర్‌జేడీ ఎం. జ్యోతికుమారి, డీఈవో ఎల్. చంద్రకళ పరిశీలించి విద్యార్థులను, ఉపాధ్యాయులను అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం ఎం. రాజబాబు, ఎంఈవో ప్రేమ అనురాధ, పీడీ రాము తదితరులు పాల్గొన్నారు.



ఆర్ట్ గ్యాలరీని పరిశీలిస్తున్న ఆర్‌జేడీ జ్యోతి కుమారి

ఘనంగా అమ్మవారి అనుపోత్సవం

తగరపువలస: జీవీఎంసీ 2వ వార్డు సంతపేట రెడ్డివీధి మండపం నుంచి అమ్మవారిని శనివారం సాయంత్రం గోస్తనీ నదిలో నిమజ్జనానికి ఘనంగా తరలించారు. కాళికా నృత్యం, కోలాటం, డీజే, బాణసంచాలతో తరలించారు. అధిక సంఖ్యలో భక్తులు శోభాయాత్రను తిలకించారు.



సంతపేట నుంచి అమ్మవారి ఊరేగింపు

'సురక్ష' శిబిరానికి స్పందన భేష్

తగరపువలస: జీవీఎంసీ రెండో వార్డు నమ్మివానిపేట వార్డు సచివాలయం పరిధిలో శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరానికి స్థానికులు పెద్ద ఎత్తున స్పందించి ఆరోగ్య, దంత, కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వీరికి ఆరోగ్య సిబ్బంది రక్తపరీక్షలు చేశారు. శిబిరాన్ని భీమిలి జెడ్పీ బి.రాము సందర్శించి వైద్య సేవలను ప్రతి ఒక్కరూ వినియోగించుకునేలా వలంటీర్లు, సచివాలయ సిబ్బంది పని చేయాలని కోరారు. ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఎస్పెర్ల హరి, వైఎస్సార్‌సీపీ నాయకులు శిల్లా వంశీ, చిల్ల సూర్యనారాయణరెడ్డి, గడిదీను సూరిబాబు, నమ్మి శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

మధురవాడ: జీవీఎంసీ 5వ వార్డులోని మారికవలస అర్బన్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో శనివారం జగనన్న ఆరోగ్య సురక్ష ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. భీమిలి మార్కెట్ కమిటీ డైరెక్టర్ జేఎస్ రెడ్డి, 5వ వార్డు మహిళా కార్యదర్శి డి.కావ్యారెడ్డి, సచివాలయ కన్వీనర్ రుషికేష్ పరిశీలించి రోగులకు మందులు పంపిణీ చేశారు. వైద్య శిబిరాలను అందరూ సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. యూపీహెచ్‌సీ మెడికల్ ఆఫీసర్ టి.చైతన్య, వైద్య నిపుణులు ప్రశాంతి, ప్రవీణ్‌వర్మ సేవలు అందించారు. మలేరియా నివారణ విభాగం ఇన్‌స్పెక్టర్ మంగరాజు ఆధ్వర్యంలో దోమల నివారణపై అవగాహన కల్పించారు. అంగన్‌వాడీ కార్యకర్తలు ఎం.సత్యవతి, సీహెచ్.నాగమణి ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు.

పీఎం పాలెం: జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలు పేద, మధ్య తరగతి ప్రజలకు గొప్ప వరమని సర్వత్రా ఆనందం వ్యక్తం చేస్తున్నారు. పీఎం పాలెంలోని యూపీహెచ్‌సీలో శనివారం నిర్వహించిన వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. నిపుణులైన డాక్టర్లు 502 మందిని పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. స్థానిక వైద్యాధికారిణి సుజన పల్లా, డాక్టర్ శివరామకృష్ణ, డాక్టర్ కీర్తి, డాక్టర్ కళ్యాణి, డాక్టర్ ధరణి, డాక్టర్ అభినవ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

భీమునిపట్నం: జీవీఎంసీ 3వ వార్డు ఎగువపేట వద్ద శనివారం నిర్వహించిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరంలో 541 మంది రోగులను పరీక్షించారు. అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. అలాగే 72 మందికి కంటి పరీక్షలు చేసి 55 మందికి కళ్లద్దాలు అందించారు. శిబిరంలో పాల్గొన్న జెడ్పీ బొడ్డేపల్లి రాము మాట్లాడుతూ అన్ని ప్రాంతాల్లోనూ రోగులకు చక్కని వైద్య సదుపాయాలు అందివ్వడానికి నిర్వహిస్తున్న శిబిరాలను వినియోగించుకోవాలని సూచించారు. వైఎస్సార్‌సీపీ వార్డు అధ్యక్షుడు అల్లిపిల్లి నర్సింగరావు, నాయకులు కదిరి ఎల్లాజీ, మైలపల్లి లక్ష్మణరావు పాల్గొన్నారు.



నమ్మివానిపేటలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సందర్శించిన జెడ్పీ రాము



శిబిరంలో వివరాలు నమోదు చేయించుకుంటున్న రోగులు



మందులు అందజేస్తున్న నాయకులు, వైద్యులు



నమ్మివానిపేటలో పరీక్షలు చేస్తున్న సిబ్బంది



మందుల కోసం నిల్చున్న స్థానికులు

150 మంది రోగులకు వైద్య పరీక్షలు

పద్మనాభం: మండలంలోని కొత్త కొవ్వాడలో శనివారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో 150 మంది రోగులకు పరీక్షలు నిర్వహించారు. ఉచితంగా మందులు పంపిణీ చేశారు. సంగివలస అనిల్ నీరుకొండ ఆస్పత్రి వైద్యులు విష్ణు, ప్రహర్ష, అనూష, సరోన్ పరీక్షలు చేశారు. పద్మనాభం పాస్టర్ జాన్ విక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరంలో మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు రాలి అప్పారావు, పాస్టర్లు డి.అబ్రహం, కృపానందం పాల్గొన్నారు.

ట్రాఫిక్ నిబంధనలతో ప్రమాదాల నియంత్రణ

భీమునిపట్నం: ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని కస్తూర్బా గాంధీ విద్యాలయం ప్రిన్సిపాల్ గంగాకుమారి సూచించారు. గ్రీన్ క్లైమేట్ స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు ట్రాఫిక్ నిబంధనపై శనివారం అవగాహన కల్పించారు. చిన్నచిన్న పొరపాట్ల వల్ల ప్రమాదాలకు గురై పలువురు ప్రాణాలు కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. గ్రీన్ క్లైమేట్ టీం వ్యవస్థాపక కార్యదర్శి జేవీ రత్నం, ఉపాధ్యాయులు కీర్తి, యశోద, కుసుమ, శాంతి పాల్గొన్నారు.

ఇంగ్లిష్ పుస్తకం ఆవిష్కరణ

తగరపువలస: సంగివలస అనిట్స్ అధ్యాపకులు రూపొందించిన కమ్యూనికేటివ్ ఇంగ్లిష్ - ఎ ప్రాగ్మాటిక్ అప్రోచ్ టు లాంగ్వేజ్ లెర్నింగ్ పాఠ్యపుస్తకాన్ని ప్రిన్సిపాల్ కె.శ్రీరామకృష్ణ శనివారం ఆవిష్కరించారు. అధ్యాపకులు ఎ.సత్యవతి కుమారి, పి.సురేష్‌కుమార్, పి.ప్రసన్నకుమారి, సుధా సింగ్ ఈ పాఠ్య పుస్తకాన్ని రూపొందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ నూతన విద్యా విధానం ప్రకారం అన్ని నైపుణ్యాలు జోడించి ఈ పుస్తకాన్ని అధ్యాపకులు రూపొందించారని అభినందించారు. కార్యక్రమంలో ఫ్రెష్‌మెన్ ఇంజినీరింగ్ విభాగాధిపతి కె.కల్యాణచక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



పుస్తకం ఆవిష్కరిస్తున్న అనిట్స్ ప్రిన్సిపాల్ శ్రీరామకృష్ణ, తదితరులు

ప్రతిభ చూపిన విద్యార్థికి అభినందనలు

భీమునిపట్నం: కోటిస్‌పేట వద్దనున్న సన్‌స్కూల్ విద్యార్థి యోగా పోటీల్లో ప్రతిభ చూపాడు. ఇక్కడ పదో తరగతి చదువుతున్న జి.శ్రీరామ్ ఇటీవల అనకాపల్లి జిల్లా ధర్మరాయుడు పేటలో జరిగిన జిల్లా స్థాయి యోగా పోటీల్లో ప్రథమ స్థానంలో నిలిచాడు. నవంబరు 1న పశ్చిమ గోదావరి జిల్లా వీరవాసంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొంటాడు. ఈ క్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు శ్రీరామ్‌ను శనివారం అభినందించారు.

వృద్ధులకు బియ్యం పంపిణీ

ఆనందపురం : మండలంలోని గండిగుండం ఎస్సీ బీసీ కాలనీకి చెందిన పలువురు వృద్ధులకు శనివారం ఉచితంగా బియ్యం పంపిణీ చేశారు. పెందుర్తి ప్రాంతానికి చెందిన షైన్ అండ్ నిస్సీ ఫౌండేషన్ ప్రతినిధులు 20 మంది వృద్ధులకు ఐదు కిలోలు చొప్పున బియ్యం ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో సంస్థ అధ్యక్షుడు అరిపాక భరత్‌రావు, కోశాధికారి సుజాత, సంస్థ ప్రతినిధులు ప్రవీణ్, సంజీవ్ వరప్రసాద్ పాల్గొన్నారు.



బియ్యం ప్యాకెట్లతో వృద్ధులు